తలలోన తురుముకున్న తుంటరి మల్లీ, సందెలలో ఎన్నెన్నో మంటలు రేపే సూర్యుని చుట్టూ తిరిగే భూమికి మల్లే నా వూర్పుల నిట్టూర్పుకు జాబిలి నాడె. మీ జతనే కోరుకున్న లతలాగా అల్లుకునే నాకు మీరు మనసిస్తే ఇచ్చి నట్టు మాటిస్తే ఇప్పుడే బదులివ్వండీ!

ఇంతకన్నా ఎలా చెప్పను మహాప్రభో! కోప్ప డకండి. ప్రేమలేఖ వ్రాయలేక అరువు కవిత్వం తో అలరించాలనీ అదీ సంగతి. మీరనుమతిస్తే నేను 'మీ దాన్ని' మీ కోసం సీతనై నిరీక్షిం చేస్తూ... ఈ రాముని సేవకై రమణీలలామనై ... వుండనా ప్రియా! మరిక ఉంటాను!

ఇట్లు
నేను.

ఓ రాధా నా బాధ తెలుసుకో

నా ప్రియమైన అనూరాధకు—

ప్రియా అప్పుడే నన్ను మరచిపోతావా! రాధా ఎందుకు నన్ను ఇలా బాధ పెట్టు మన్నావు. నేను ప్రతిరోజు డ్యూటీకి వెళ్ళినప్పుడు నేను నిన్ను చూడకుండా వెళ్ళలేదు. నా మనసంతా నీకే అంకితం చేసాను. నీవులేని ఈ జీవికి లోకం శూన్యంలా కనబడుతుంది. అసలు నేను చెప్పి నట్లు నీవు వినుటలేదు కారణం తెలియక ''మ యూరి'' ద్వారా తెలుసుకొనవలెనని ఈ లెటరు వ్రాయుచున్నాను.

సంధ్యా సమయంలో మధురమైన మల్లెల పరిమళం అంతరిక్షం నుంచి జాలువారుతున్న వెన్నెల పూలు ప్రకృతిలోని విలక్షణమైన దృశ్యాలే నీ నా మనసు ఆకర్షించలేక పోతున్నది. నేను జి.కె. హాలు దగ్గర మీ షాపుకి వచ్చినప్పుడు నా మనసు ఎంత గాయపడిందో తెలుసా!

నీవు ప్రేమరాణివైతే నీ పాదాలకు నేను నా రక్తంతో పారాణి దిద్దుతాను. నీవు లేనిదే నాకు ఈ జీవితం లేదు.

మయూరిలా నడిచే ఆ నడక, సముద్రంలో అల్లల్లాగా మెరిసే నీ వెంట్రుకలు, పాలరాతి చెక్కిళ్ళులాగా వుండే ఆ బుగ్గలు, మల్లెపూవులా వికసించే ఆ ముఖ వర్చస్సు, అజంతా శిల్పంలా వుండే నీ నుదుటి మీద మెరిసే ఆ బొట్టు, ఎర్రగా మెరిసే నీ పెదవులు చూస్తుంటే నాకు ఈ ప్రపంచంలో లేని ఒక వింత అద్భుతాన్ని చూసినట్లుంటుంది. జీవితమనే పయనములో నన్నొక పూల మొక్కగా గుర్తించుకో. నా జ్ఞాపక దీపికలను మరొకసారి గుర్తుచేసి హృదయాన్ని తేలిక పరచినందుకు ''మయూరి''కి నా కృతజ్ఞ తలు తెలుపుచున్నాను.

వేయికళ్ళతతో ఎదురుచూస్తున్న
నీ రఘు, ఒంగోలు

మినీకథ

# ఆత్మవిశ్వాసం

రాజు, రంగా, ప్రకాశ్, ప్రదీప్ స్నేహితులు నలుగురు పట్టాలు చేత పుచ్చుకొని రైలు పట్టా లు కాదు సుమా! జీవిత రంగంలో రంగ ప్రవేశా నికై యూనివర్సిటీ వాళ్ళిచ్చిన పట్టాలు. ప్రగతికి వే బాటలని ఎవరో మాయ మాటలు చెప్పారని విజ్ఞాన వీధుల్లో విహరించి విద్యనార్జించి, వినీలా కాశంలో విహరించాలన్న ఊహలతో బాహ్య ప్రప ంచంలోకి అడుగు పెట్టారు.

కాని, ఏ నిరుద్యోగం లేని ఉద్యోగమే నిరు ద్యోగమంటు నిరాశగా రాజధాని రోడ్లలోని గతు కులు లెక్క పెడ్తూ ప్రస్తుతం రోజంతా తిరుగు తున్నారు. తాము చదివిన చదువుకు సరిపైన ఉద్యోగం దొరకలేదంటూ దేశాన్ని దుమ్మెత్తి పోస్తున్నారు.

వాళ్ళు దినచర్యగా ఓ రోజు సికింద్రబాద్‌లో తిరుగుతూ క్రొత్తగా కట్టిన స్వప్నలోక్ కాంప్లక్స్ ముందు మధుర స్వప్నాలు కంటున్నారు.

ఆహా! ఇలాంటి ఒక షాపింగ్ కాంప్లెక్స్ నాక్కుంటే ఎంత బాగుండుననుకున్నాడు రాజు.

రాజస్థాన్ బంపర్ లాటరీలో మొదటి బహు మతి తనకే వస్తే దెబ్బకు దరిద్రం తీరిపోతుంద నుకున్నాడు రంగా.

మాస్టర్ మ్యాన్ బట్టల షాపు, దాని ముందా గిన క్రొత్త మారుతి 1000 సిసి కార్ తనదైతే చాలనుకున్నాడు ప్రదీప్.

''ప్రకాశ్'' కి మాత్రం ఆ ప్రక్కనే కడుతు న్న క్రొత్త షాపింగ్ కాంప్లక్స్‌పై మనసుపడింది పాపం. తదేకంగా అటువైపే చూస్తున్నాడు. అం తలోనే అతని దృష్టినాకర్షించిన దృశ్యమొకటి కనిపించింది. అంతే! ప్రకాశ్ నోరెళ్లబెట్టాడు.

కాసేపటికి హుర్రే!... అంటూ గావుకేక పెట్టాడు.

మిగతా ముగ్గురికి మాత్రం ప్రకాశ్‌ని బాదె య్యాలన్నంత కోపం వచ్చింది. ఛ! ఛ! వీడి మూలన బంగారం లాంటి కలలు చెదిరిపోయా యి కదరా! అంటు విసుక్కున్నారు.

ప్రకాశ్ వంక మిర్రి మిర్రి చూస్తూ, ''ఏం! ఘనకార్యం చేసావని అంత గట్టిగా అరిచావు'' అన్నారు.

ఓరేయ్! అటు చూడండ్రా! విప్పారిన ముఖా రవిందంతో, తను చూస్తున్నవైపు, స్నేహితుల దృష్టి మరల్చాడు ప్రకాశ్.

అందరూ అటువైపే తీక్షణంగా చూస్తున్నా రు.

అదొక హృదయ విదారకమైన దృశ్యం. చంక న బిడ్డనేసుకుని, తలపై తట్టనిండా కంకర రాళ్ళు పై అంతస్తుకు మోస్తుందో గర్భిణీ స్త్రీ.

ఎంత కష్టపడుతుందా స్త్రీ. నిరాశ కరువైన ఆమె మోములో దృఢ నిశ్చయం, సడలని ఆత్మ విశ్వాసం కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి.

తాముకన్న పగటి కలలు గుర్తొచ్చి ఒక్క క్షణం వాళ్ళపైన వాళ్ళకే అసహ్యమేసింది.

మనిషి పై అంతస్తుకు చేరాలంటే తన కృషి మీద తనకు గట్టి నమ్మకం ఉండాలన్న జీవిత సైజాన్ని గ్రహించారు వాళ్ళు.

గుండెలు నిండిన ఆత్మవిశ్వాసంతో... హుర్రే!.. అంటూ అరిచారా నలుగురు స్నేహితులు.

— గుజ్జుల వెంకటకృష్ణారెడ్డి.

